విలేకరులు కావలెను
పవర్ జాతీయ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్
90004 88885

Dr.PRK
# పవర్
పోరాడితే పోయిదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు, నడుమునొప్పి, మెడ నొప్పులకు పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం

రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్:9849485100

సంపుటి : 01 సంచిక : 322 | శనివారం 22 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4

# చివరి నిమిషంలో రేవంత్ అమెరికా టూర్ రద్దు

**సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణ**

**23న లండన్ నుంచి హైదరాబాద్ చేరుకోనున్న సీఎం**

**వచ్చే నెలలో అమెరికా వెళ్లే యోచన**

**అమెరికా భేటీలకు అధికారులను పంపే అవకాశం**

**'తెలంగాణ రైజింగ్' ఆగదని సీఎం స్పష్టీకరణ**



న్యూఢిల్లీ, పవర్ న్యూస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన చివరి నిమిషంలో రద్దయింది. అమెరికాలో నిర్వహించాల్సిన 'తెలంగాణ రైజింగ్' సమావేశాలకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో బ్రిటన్ పర్యటన ముగించుకొని సీఎం ఈ నెల 23న లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి లండన్, అమెరికాలో 'తెలంగాణ రైజింగ్' పేరుతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా అమెరికాలోని బోస్టన్, న్యూయార్క్‌లో సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి కార్యాలయం షెడ్యూల్ కూడా సిద్ధం చేసింది. అయితే చివరి నిమిషంలో కేంద్ర విదేశాంగ శాఖ నుంచి ..మిగతా 2లో

## అమెరికా పర్యటనకు రాజకీయ అడ్డంకులు - బీజేపీ కుట్రలు ఇక కొనసాగవు

### తెలంగాణ యువత భవిష్యత్తు కోసం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం దుర్మార్గం : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

వరంగల్, ఆగస్టు 21, పవర్ న్యూస్





అడిషనల్ కలెక్టర్ గణేష్ ఐఏఎస్ గారిని దళితుల సమస్యల పై కలిసి మరియు కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఎస్సీ సెల్ మీటింగ్ కి ఆహ్వానించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి అమెరికా పర్యటనకు రాజకీయ ప్రేరిత అడ్డంకులు సృష్టించడాన్ని తీవ్రంగా ఖండించారు.తెలంగాణను విద్య, నైపుణ్యాలు, పరిశ్రమలు, సాంకేతికత, పెట్టుబడుల రంగాల్లో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్య యనం చేసి వాటిని తెలంగాణ విద్యార్థులకు అందించాలనే దృక్పథంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రిని రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి విద్య అందించడం, కొత్త నైపుణ్యాలు సాధించేందుకు అవకాశం కల్పించడం, ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దడం అని ఆయన పేర్కొన్నారు. అయితే బీజేపీ విద్య, ఉపాధి, అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి పెట్టకుండా కులం, మతం ఆధారిత విభజన రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు.విద్యావంతులైన యువత ప్రశ్నిస్తుందని, ప్రభుత్వాల పనితీరును విశ్లేషిస్తుందని, తమ హక్కులు, అవకాశాలు, భవిష్యత్తు గురించి ఆలోచిస్తుం దని ఆయన అన్నారు. అందుకే యువతను జ్ఞానవంతులుగా కాకుండా కుల, మత భావోద్వేగాలకే పరిమితం చేయాలనే రాజకీయ ధోరణి బీజేపీలో కనిపిస్తోందని ఆరోపిం చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అమెరికా పర్యటన ద్వారా తెలంగాణ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలు తీసుకురావాలని ప్రయత్నిస్తే, దానికి రాజకీయ అడ్డంకులు సృష్టించడం ప్రజల్లో అనుమానాలకు దారితీస్తోందని ఆయన అన్నారు."రేవంత్ రెడ్డి గారు ప్రపంచాన్ని చూస్తే తెలంగాణ పిల్లలు కూడా ప్రపంచాన్ని చూస్తారు. ఆయన ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థలను తెలంగాణకు తీసుకువస్తే మన పిల్లల భవిష్యత్తు మారుతుంది. తెలంగాణ యువతకు మంచి విద్య, ఉద్యోగాలు, నైపు ణ్యాలు లభిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంది. అలాంటి ప్రయత్నాలను అడ్డుకో వడం అంటే తెలంగాణ భవిష్యత్తును అడ్డుకోవడమే," అని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. ఒక ముఖ్యమంత్రి విదేశీ పర్యటన ద్వారా పెట్టుబడులు, విద్యా అవకాశాలు, సాంకేతిక అభివృద్ధి తీసుకురావాలని ప్రయత్నిస్తే సహకరించాల్సింది పోయి అడ్డంకులు సృష్టించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు."ఇది కేవలం రేవంత్ రెడ్డి గారి పర్యటన విషయం కాదు. ఇది తెలంగాణ పిల్లల భవిష్యత్తు విషయం. మన పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య, అవకాశాలు, జ్ఞానం అవసరం. కులం, మతం పేరుతో రాజకీయాలు చేసే రోజులు ముగియాలి. తెలంగాణ యువత చదవాలి, ఆలోచించాలి, ప్రశ్నించాలి, ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలి," అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.బీజేపీ రాజకీయ కుట్రలు, అడ్డంకులు తెలంగాణ రైజింగ్‌ను ఆపలేవని, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు."రాజకీయాలు వస్తాయి, పోతాయి. కానీ పిల్లల భవిష్యత్తు శాశ్వతం. ఆ భవిష్యత్తు కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు చేస్తున్న ప్రతి ప్రయత్నానికి తెలంగాణ ప్రజలు, యువత అండగా నిలవాలి," అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ ఆరూరి సాంబయ్య చిరంజీవి రమేష్ అశోక్ కోర్నేల్ వినోద్ డాక్టర్స్ సెల్ శ్రవణ్ లీగల్ సెల్ రాజ్కుమార్ బీసీ సెల్ జగన్ గౌడ్ రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాక్రోచ్ పార్టీ కార్యకర్తలపై గ్రామస్థుల దాడి!

**రాజస్థాన్‌లో స్కూల్ తనిఖీకి వెళ్లిన సీజేపీ**

**రాంపురా-కన్వర్‌పురా గ్రామంలో ఉద్రిక్తత**

**వాహనాలు, మొబైల్ ఫోన్లు ధ్వంసమైనట్లు సీజేపీ ఆరోపణ**

**మహిళా కార్యకర్తలపై కూడా దాడి జరిగిందని వెల్లడి**

**ఓ కార్యకర్త చేయి విరిగిందని అశుతోష్ రంకా ఆరోపణ**

**నిందితులను అరెస్ట్ చేయాలని సీజేపీ డిమాండ్**



న్యూఢిల్లీ, పవర్ న్యూస్

రాజస్థాన్‌లో ప్రభుత్వ పాఠశాల పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలపై గ్రామస్థులు దాడి చేశారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై సీజేపీ కో-కన్వీనర్ అశుతోష్ రంకా తీవ్రంగా స్పందించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయడంతో పాటు విద్యాశాఖ మంత్రి మదన్ దిలావర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి 48 గంటల గడువు విధించారు. సంగనేర్‌లోని ..మిగతా 2లో

## కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆగ్రహం

**కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి**

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్!**

**15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీల భేటీ**

**సుస్మిత వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ**

**వ్యాఖ్యలను సురేఖ ఖండించకపోవడంపై అభ్యంతరం** 2



## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట

**రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలంపై జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరణ**

**వేలాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం**

**గచ్చిబౌలి భూములకు, ఈ భూములకు సంబంధం లేదన్న తెలంగాణ ప్రభుత్వం**

**ఏవైనా అభ్యంతరాలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచన**



న్యూఢిల్లీ, పవర్ న్యూస్

తెలంగాణలోని రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలం ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరిం చింది. ఈ వేలాన్ని నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) .మిగతా 2లో

**ప్రముఖ నటి షావుకారు జానకి కన్నుమూత**



2

**పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ ధర్నా**



## 'క్యూర్' పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల అర్హత జాబితా విడుదల.. మీ స్టేటస్ ఇలా చెక్ చేసుకోండి

**క్యూర్ ఇందిరమ్మ ఇళ్ల ప్రాథమిక అర్హుల జాబితా విడుదల**
**మొత్తం 7,340 ఇళ్లకు 60,720 దరఖాస్తులు**
**అర్హత, అనర్హత స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో చూసుకునే వీలు**
**అభ్యంతరాల స్వీకరణకు ఆగస్టు 23 సాయంత్రం వరకు గడువు**

'క్యూర్' ఏరియా పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక అర్హుల జాబితాను విడుదల చేసింది. ఈ పథకం కింద మొత్తం 7,340 ఇళ్లను కేటాయించాల్సి ఉండగా, ప్రభుత్వం వద్దకు 60,720 దరఖాస్తులు అందాయి. దరఖాస్తుదారుల ఆస్తులు, వాహనాలు, సొంత ఇల్లు వంటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు, ప్రాథమికంగా సుమారు 40,000 మందిని అర్హులుగా గుర్తించారు. దరఖాస్తుదారులు తమ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో సులభంగా తెలుసుకోవచ్చు.దరఖాస్తుదారులు తమ స్టేటస్‌ను చెక్ చేసుకునేందుకు tghb.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి. అక్కడ అప్లికేషన్ నంబర్, మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్ ఆప్షన్‌ను ఎంచుకుని, సంబంధిత వివరాలు ఎంటర్ చేసి సెర్చ్ చేయాలి. దీంతో మీ అప్లికేషన్ నంబర్, పేరు, ప్రాజెక్ట్ లొకాలిటీ, స్టేటస్ వంటి వివరాలు కనిపిస్తాయి.ఒకవేళ మీ స్టేటస్ 'అనర్హులు' అని చూపిస్తే, దాని పక్కనే ఉన్న 'రెయిజ్ క్లెయిమ్' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఎందుకు అనర్హులుగా ప్రకటించారో కారణం అక్కడ కనిపిస్తుంది. ఆ కారణం సరైంది కాదని భావిస్తే, అక్కడే మీ అభ్యంతరాన్ని తెలిపి, దానికి సంబంధించిన ఆధారాలను అప్‌లోడ్ చేయవచ్చు.అభ్యంతరాలు, క్లెయిమ్‌లను ఆగస్టు 23వ తేదీ సాయంత్రం లోపు సమర్పించాలి. తుది అర్హుల జాబితాను ఆగస్టు 25న ప్రకటించి, ఆగస్టు 27 నుంచి 30 వరకు లాటరీ ద్వారా ఇళ్లను కేటాయిస్తారు. ఏవైనా సందేహాలుంటే 040-24603572 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని అధికారులు తెలిపారు.

## కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆగ్రహం

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది. ఈ అంశంపై ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు సీఎల్పీ వేదికగా సమావేశమై చర్చిం చారు. అనంతరం కొండా సురేఖను రాష్ట్ర మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను టార్గెట్ చేస్తూ కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఆమె వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం ఇప్పటికే ఆగ్రహంతో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు కూడా సురేఖకు వ్యతిరేకంగా గళం విప్పారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యేలు మీడియా సమావేశంలో మాట్లాడారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ ఇప్పటివరకు ఖండించకపోవడాన్ని ఎమ్మెల్యేలు తీవ్రంగా తప్పుబట్టారు. మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలపై బాధ్యత వహించాల్సిందేనని అభిప్రాయపడ్డారు. సీఎంను వ్యతిరేకించే వారికి పార్టీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. మీ భాష ఎప్పుడూ పార్టీకి నష్టం కలిగించేలా ఉందని కొండా ఫ్యామిలీని ఉద్దేశించి అన్నారు. సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని సురేఖ చెప్పడంపైనా ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇచ్చిన వివరణ తమకు ఆమోదయోగ్యంగా లేదని తేల్చారు. సీఎం రేవంత్ ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తిని విమర్శించినప్పుడు ఖండించడం కనీస బాధ్యత అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చాలనే ప్రతిపక్షాల కుట్రలకు బలం చేకూర్చుతున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు.

## కాక్రోచ్ పార్టీ కార్యకర్తలపై గ్రామస్థుల దాడి!

మొదటి పేజీ తరువాయి...

రాంపురా-కన్వర్‌పురా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పరిస్థితిని పరిశీలించేందుకు సీజేపీ బృందం వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు రంకా తెలిపారు. ఆ పాఠశాల కొన్నేళ్లుగా గేదెల కొట్టంలో కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. గతేడాది కూడా తమ బృందం అక్కడికి వెళ్లిందని, పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదని చెప్పారు. తమ బృందం అక్కడికి చేరుకునేలోపే కొంతమంది బీజేపీతో సంబంధం ఉన్న వ్యక్తులు అక్కడ ఉన్నారని, అనంతరం ఒక్కసారిగా దాడి జరిగిందని రంకా ఆరోపించారు. తమ వాహనాల అద్దాలు పగలగొట్టారని, మొబైల్ ఫోన్లు ధ్వంసం చేశారని, మహిళా కార్యకర్తపై దాడి చేశారని చెప్పారు. తన చొక్కా కూడా చించివేశారని పేర్కొన్నారు. ఓ కార్యకర్త చేయి విరిగిందని, తమపై రాళ్ల దాడి కూడా జరిగిందని ఆరోపించారు. పోలీసులకు ముందే సమాచారం ఇచ్చినా వారు ప్రేక్షక పాత్ర పోషించారని రంకా ఆరోపించారు. మహిళా కార్యకర్తలపై కూడా రాళ్లు విసిరి, వారి ఫోన్లు ధ్వంసం చేశారని చెప్పారు. ఈ దాడి ముందస్తు ప్రణాళికతోనే జరిగిందని ఆయన ఆరోపించారు. పాఠశాల తనిఖీలపై విధించిన ఆంక్షలను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని రంకా డిమాండ్ చేశారు. 48 గంటల్లో నిందితులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈసారి పోరాటం కేవలం పాఠశాలల సమస్యలకే పరిమితం కాదని, మంత్రి మదన్ దిలావర్ రాజీనామాను కూడా డిమాండ్ చేస్తామని స్పష్టం చేశారు. కాగా, సీజేపీ బృందం పాఠశాల ప్రాంగణంలోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో స్థానిక గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్తత పెరిగింది. ఘటనకు సంబంధించి నిందితుల వివరాలు, పోలీసుల తదుపరి చర్యలపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రముఖ నటి షావుకారు జానకి కన్నుమూత

హైదరాబాద్, పవర్ న్యూస్

ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి (94) కన్నుమూశారు. చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతూ తుది శ్వాసవిడిచారు. ఆమె గత కొంత కాలంగా శ్వాసకోశ, వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల మరోసారి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో ఆమె కన్నుమూశారు. షావుకారు జానకి.. నటి కృష్ణకుమారికి సోదరి. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో 1931 డిసెంబర్ 12న జన్మించారు. చిన్నతనంలోనే నాటకాల్లో పలు పాత్రలు పోషిస్తూ కెరీర్ ప్రారంభించారు. 11 ఏళ్లకు రేడియోలో ఒక తెలుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. 1949లో 'రక్షా రేఖ' సినిమాతో చలనచిత్ర రంగంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత 1950లో 'షావుకారు' సినిమా హిట్ కావడంతో ఆమెకు షావుకారు జానకిగా పేరు వచ్చింది. ఆ తర్వాత అనేక సూపర్ హిట్ చిత్రాల్లో జానకి నటించారు. తెలుగు, తమిళ, కన్నడ భాషలలో సుమారు 400 చిత్రాల్లో, 3 హిందీ సినిమాల్లోనూ, ఒక మలయాళ చిత్రంలో నటించి మెప్పించారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆమెను 2022లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

**ఇల్లు గడవక నటిగా మారి.. షావుకారు జానకి జీవితమిది..**

'వద్దంటే డబ్బు', 'కన్యా శుల్కం', 'పిచ్చి పుల్లయ్య' , 'రేచుక్క-పగటిచుక్క, 'రోజులు మారాయి', 'సొంతవూరు', 'జయం మనదే', 'డాక్టర్ చక్రవర్తి', 'సంసారం ఒక చదరంగం', 'తోడికోడళ్ళు', 'బాబు బంగారం', 'గీతాంజలి' ఇలా అనేక హిట్ చిత్రాలలో జానకి నటించారు. చివరి సారి 'అన్నీ మంచి శకునములే'లో ఆమె కనిపించారు.



## చివరి నిమిషంలో రేవంత్ అమెరికా టూర్ రద్దు

మొదటి పేజీ తరువాయి...

అనూహ్య పరిణామం ఎదురైంది. యూకేలో జరిగే సమావేశాలకు మాత్రమే అనుమతి లభించింది. అమెరికాలో నిర్వహించా ల్సిన సమావేశాలకు గ్రీన్‌సిగ్నల్ రాలేదు. దీంతో సీఎం తన పర్యటనను కుదిం చుకుని హైదరాబాద్‌కు తిరిగి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే, కేంద్రం నిర్ణయం వెనక కారణం ఏంటనేది మాత్రం ఇంకా అధికారికంగా తెలయరాలేదు. ప్రస్తుతం రద్దయిన అమెరికా పర్యటనను వచ్చే నెలలో చేపట్టాలని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. ఈసారి అమెరికాలో జరగాల్సిన భేటీలకు సీఎం స్వయంగా వెళ్లకుండా అధికారుల బృందాన్ని పంపే యోచన కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే తన తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా 'తెలంగాణ రైజింగ్' ప్రయాణం ఆగదని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి...

రాయదుర్గం పాన్ మక్తాలోని సుమారు 11 ఎకరాల భూమిని వేలం వేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎకరాకు కనీస ధరను రూ.175 కోట్లుగా నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ జువ్వాడి ప్రణయ సింహారావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదనలు వినిపిస్తూ, గతంలో కంచ గచ్చిబౌలిలోని భూముల వేలాన్ని సుప్రీంకోర్టు నిలిపివేసిందని, ప్రస్తుతం ప్రభుత్వం అవే రక్షిత భూములను వేలం వేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన వాదించారు. ప్రస్తుతం వేలానికి ఉంచిన రాయదుర్గం భూములకు, గతంలో స్టే ఇచ్చిన కంచ గచ్చిబౌలి భూములకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ రెండు ప్రాంతాల మధ్య దాదాపు 5 కిలోమీటర్ల దూరం ఉందన్న విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాయదుర్గం భూముల వేలం ప్రక్రియకు మార్గం సుగమమైంది.

## కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

మరోమారు రాజగోపాల్ రెడ్డి వివరణ

యాదాద్రిభువనగిరి,ఆగస్ట్21

కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానుచేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడవవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా

**పెల్లెట్ గన్ బాధితుడితో కలిసి ఎఫ్ఐఆర్ కోసం డిమాండ్**
**బాధితుడితో పోలీస్ స్టేషన్‌కు రాహుల్ గాంధీ**
**ఎఫ్ఐఆర్ కోసం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం ముందు ధర్నా**
**జులై 20 నిరసనల్లో పెల్లెట్లు తగిలాయని యువకుడి ఆరోపణ**
**పెల్లెట్ గన్స్ వాడలేదని ఢిల్లీ పోలీసుల వాదన**

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

పెల్లెట్ గన్ గాయాల వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలో ఆందోళనకు దిగారు. జులై 20న జరిగిన జెన్-జీ విద్యార్థుల నిరసనల్లో పెల్లెట్ గన్ గాయాలయ్యాయని ఆరోపిస్తున్న సాహిల్ లోచాబ్‌ను వెంటబెట్టుకుని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అనంతరం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం బయట బాధితుడితో కలిసి ధర్నాకు కూర్చున్నారు. జులై 20న పరీక్షల పేపర్ లీక్‌లకు నిరసనగా వందలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. 'ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్' (ఆర్ఏఎఫ్) సిబ్బంది పెల్లెట్ గన్స్ ఉపయోగించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఘటనలో గాయపడినట్లు పలువురు నిరసనకారులు చెప్పడంతో పాటు వైద్య నివేదికలు కూడా ఉన్నాయని కాంగ్రెస్ పేర్కొంది. అయితే జులై 20న పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు పలుసార్లు తెలిపారు. ఈ అంశంపై సీఆర్‌పీఎఫ్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. మరోవైపు, గాయపడిన నిరసనకారుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు పెల్లెట్ గన్స్ వాడలేదన్న వాదనపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది.





## ధర్మపురి అర్వింద్ అతితెలివిని ప్రదర్శిస్తూ మాట్లాడుతున్నారు: ఆది శ్రీనివాస్

**దేశ వ్యతిరేక శక్తులను కలవడానికే రేవంత్ విదేశీ పర్యటనలకు వెళ్లారన్న అర్వింద్**
**కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే విదేశీ పర్యటనలకు వెళ్లారన్న శ్రీనివాస్**
**తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని వ్యాఖ్య**

హైదరాబాద్, పవర్ న్యూస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలపై విమర్శలు చేస్తున్నారంటూ నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ అధికారిక అనుమతులతోనే ముఖ్యమంత్రి పర్యటనకు వెళ్లారని, దాన్ని కూడా రాజకీయం చేయడం బీజేపీ నేతల దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.లండన్‌లోని ప్రముఖ విద్యా సంస్థలు, క్రీడా ప్రాంగణాలను సందర్శించి తెలంగాణకు ఉపయోగపడే ప్రమాణాలను సీఎం పరిశీలిస్తుంటే బీజేపీ నాయకులకు కడుపునొప్పి ఎందుకని ఆయన ప్రశ్నించారు. అర్వింద్ అతితెలివి ప్రదర్శిస్తూ "భారత వ్యతిరేక శక్తులను కలవడానికే సీఎం వెళ్లారు" అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.




2014 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ 103 విదేశీ పర్యటనలు చేసి 82 దేశాలు తిరిగారని గుర్తుచేసిన ఆది శ్రీనివాస్, ప్రధాని కూడా పనిలేక తిరిగారా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి తన మూడేళ్ల పాలనలో కేవలం రెండుసార్లు దావోస్‌కు, ఒకసారి అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలకు మాత్రమే వెళ్లారని వివరించారు.ఏదో రకంగా తెలంగాణలో అధికారంలోకి వస్తామన్న అర్వింద్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ... అక్రమ మార్గాల్లో అధికారంలోకి రావడం వారికి అలవాటేనని ఆయన ఒప్పుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని, ప్రభుత్వం జోలికి వస్తే తోకలు కత్తిరించి తాట తీస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, "ఏ విధంగానైనా అధికారంలోకి వస్తాం" అన్న అర్వింద్ వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

## వైభవంగా వరలక్ష్మి పూజలు..

**మహాలక్ష్మికి మహిళల నీరాజనాలు**
**రాజేంద్రనగర్ వ్యాప్తంగా ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

హైదరాబాద్, పవర్ న్యూస్

వరాలిచ్చే మహాలక్ష్మి మమ్మల్ని చల్లగా చూసి.. వరాలు ఇమ్మని వేడుకుంటూ మహిళలు పూజలు చేశారు.అమ్మ అనుగ్రహంతో ప్రతీఇంటా సిరిసంపదలు చేకూరుతాయని నిర్వహించే వరలక్ష్మి వ్రతాలు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో శుక్రవారం వైభవంగా సాగాయి.బస్తీల్లోని ఇళ్లలో మొదదలుకొని నియోజకవర్గం అంతటా ఆలయాల్లో భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు.అమ్మవారికి స్వాగత సూచికగా ఇళ్లముందు మహిళమనులు ముగ్గులుపెట్టి మామిడితోరణాలతో వరలక్ష్మికి ఘనస్వాగతం పలికారు.మహిళలు మహాలక్ష్మిదేవికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వరలక్ష్మి వ్రతమహత్యాన్ని తెలుసుకున్నారు.ముత్తైదువులకు వాయనాలు ఇచ్చి పది కాలాల పాటు సుమంగళిగా ఉండే విధంగా ఆశీస్సులు అందుకున్నారు.వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని మహిళ మణులు ఉదయం నుంచే పూజాది కార్యక్రమాలకు ఉపక్రమించారు.కాగా,స్థానిక ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.సర్కిల్ పరిధిలోని వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయం,దుర్గామాత దేవాలయం,వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఉమా రామలింగేశ్వర ఆలయం,మహాలక్ష్మి ఆలయంతో పాటు ఆలయాల్లో పూజలు కొనసాగాయి.యేడాదికి ఒకసారి సుహాసినులు ఈ వ్రతం చేయడం వల్లకోరికలు నెరవేరుతున్నాయని పురోహితులు తెలిపారు.లక్ష్మిదేవిని పూజిస్తే సిరిసంపదలు చేకూరుతాయని మహిళలు విశ్వసిస్తారు.

# Political Obstacles to US Visit – BJP Conspiracies Will Not Stop Telangana's ProgressBlocking CM Revanth Reddy's Efforts for the Future of Telangana's Youth is Unfortunate

**Dr. Perumandla Ramakrishna**



**Warangal, August 21:** After meeting Warangal Additional Collector Ganesh, IAS, regarding the issues faced by Dalits, and extending birthday greetings to Telangana State Congress Mahila President Errabelli Swarna and inviting her to the SC Cell meeting, senior Congress leader and State Chairman of Ramakrishna Charitable Trust, Dr. Perumandla Ramakrishna, strongly condemned the politically motivated obstacles being created to Telangana Chief Minister Sri A. Revanth Reddy's US visit.He said that Chief Minister Revanth Reddy is undertaking foreign visits with the clear objective of taking Telangana to the global level in education, skills, industries, technology and investments. He stated that the Chief Minister is working with a vision to study the best practices being implemented at leading universities and educational institutions across the world and bring those opportunities to Telangana students. Blocking such initiatives for political reasons is unfortunate, he said.Dr. Ramakrishna stated that the Congress government's objective is to provide world-class education to Telangana's youth, create opportunities for them to acquire new skills and prepare them to compete globally. However, he alleged that instead of focusing on education, employment and development, the BJP continues to give priority to divisive politics based on caste and religion.He said educated youth will question governments, analyse their performance and think about their rights, opportunities and future. He alleged that the BJP's political approach appears to be aimed at keeping young people confined to caste and religious emotions rather than encouraging them to become knowledgeable and empowered.Dr. Ramakrishna said that when Chief Minister Revanth Reddy is attempting to bring world-class educational opportunities to Telangana students through his US visit, creating political obstacles to such efforts raises serious questions among the people."When Revanth Reddy looks at the world, Telangana's children will also get an opportunity to look at the world. If he brings world-class educational systems and opportunities to Telangana, the future of our children will change. If Telangana's youth receive quality education, employment opportunities and skills, the state will progress further. Blocking such efforts means blocking the future of Telangana," Dr. Ramakrishna said.He stated that the BJP government led by Prime Minister Narendra Modi and Union Home Minister Amit Shah has a responsibility to cooperate with states in their development efforts. If a Chief Minister is trying to bring investments, educational opportunities and technological development to the state through foreign visits, the Centre should cooperate rather than create obstacles, he said, adding that such an approach is against the spirit of cooperative federalism."This is not merely about Revanth Reddy's visit. It is about the future of Telangana's children. Our children need world-class education, opportunities and knowledge. The days of doing politics in the name of caste and religion must come to an end. Telangana's youth must study, think, question and rise to a level where they can compete with the world," Dr. Perumandla Ramakrishna said.He stated that BJP's political conspiracies and obstacles cannot stop Telangana Rising, and that people are closely observing the efforts being made by the Congress government under the leadership of Chief Minister Revanth Reddy for Telangana's development and the future of its youth."Politics comes and goes, but the future of our children is permanent. For the future of our children, the people of Telangana and the youth must stand firmly behind every effort being made by Chief Minister Revanth Reddy," Dr. Perumandla Ramakrishna appealed.Congress leaders SC Cell members Aruri Sambayya, Chiranjeevi, Ramesh, Ashok kornel and Vinod; Doctors Cell representative Sravan; Legal Cell representative Rajkumar; BC Cell Jagan Goud, Raju, Srinivas and others participated in the programme.



## నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి

### – డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**పవర్ --స్టేషన్ ఘన్‌పూర్**

ఉమ్మడి జిల్లాలోనే నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరయ్యాయని, నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని రీతిలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. అత్యున్నత భద్రతా ప్రమాణాలతో డిజిటల్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైందని, లబ్ధిదారులందరికీ ఈ కార్డులను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. నియోజకవర్గానికి మంజూరైన పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి పనులను ఏడాది వ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు.రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన రఘునాథపల్లి మండలానికి సంబంధించిన కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జారీ చేసిన డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... రేషన్ బియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత భద్రతా ప్రమాణాలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ ఈ డిజిటల్ రేషన్ కార్డుకు అనుసంధానం చేయనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో ఏళ్లుగా ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న విషయాన్ని గుర్తించి, కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు పాత కార్డులలో కొత్తగా చేర్చాల్సిన కుటుంబ సభ్యుల పేర్లను కూడా చేర్చిందని తెలిపారు.మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రంలో కోటి 6 లక్షల రేషన్ కార్డుల ద్వారా 3 కోట్ల 10 లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని కొనియాడారు. రాష్ట్రంలో పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. దేశంలోనే ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పైన ప్రధాని మోదీ ఫోటో పెట్టాలని బీజేపీ వాళ్లు అంటున్నారని, కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణీ చేస్తోందని విమర్శించారు.

**– ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.**

## పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఎస్ఐ వీరభద్రరావు

### – ఘనంగా సన్మానించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు




**పవర్ – దామెర**

పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దామెర సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) వీరభద్రరావును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఎస్ఐ వీరభద్రరావు ఎన్నిక కావడం అభినందనీయమని, ఆయన నేతృత్వంలో పోలీస్ సిబ్బంది సంక్షేమానికి మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, దామెర మండల అధ్యక్షుడు పోలేపాక ఆరోగ్యం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గోవిందు అశోక్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం సదానందంలతో పాటు జిల్లా నాయకులు దామెర కుమారస్వామి, మిర్యాల రవి, గోవిందు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

**– ఇర్సడ్ల వంశీకృష్ణ, డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, పవర్ దినపత్రిక.**



# బంగారు, వెండి నగలు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

**- రూ.2.42 లక్షల విలువైన సొత్తు స్వాధీనం: ఆత్మకూరు సీఐ సంతోష్**

పవర్ - ఆత్మకూరు

ఇంట్లో బంగారు, వెండి నగలు దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఆత్మకూరు సీఐ సంతోష్ తెలిపారు. శుక్రవారం పెద్దాపూర్ గ్రామంలో చేపట్టిన వాహనాల తనిఖీల్లో నాగనబోయిన శివరాజ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం... ఆస్తి వివాదాల నేపథ్యంలో నాగనబోయిన రవి ఇంట్లో సుమారు రూ.2.42 లక్షల విలువైన బంగారు, వెండి నగల దొంగతనం జరిగింది. అనంతరం దుండగుడు ఆ ఇంటికి నిప్పంటించి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు శివరాజ్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి చోరీకి గురైన నగలతో పాటు ఒక హోండా ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న వారిలో ఎస్సై తిరుపతి, కానిస్టేబుళు కటకం శ్రీనివాస్, జన్ను శ్రీనివాస్ తదితర పోలీసు సిబ్బంది ఉన్నారు.

**- ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.**

# ఆఫీసులో అపరిశుభ్రత.. టాయిలెట్లు శుభ్రం చేసిన మంత్రి జూపల్లి

**- నాగర్‌కర్నూల్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మిక తనిఖీ**
**- అధికారుల పనితీరు, ఫైళ్ల జాప్యంపై తీవ్ర ఆగ్రహం**
**- కార్యాలయంలో అపరిశుభ్రతపై మండిపడిన మంత్రి**
**- నిరసనగా స్వయంగా టాయిలెట్లు శుభ్రం చేసిన వైనం**



నాగర్‌కర్నూల్, పవర్ న్యూస్

తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారుల నిర్లక్ష్యంపై వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయంలోని టాయిలెట్లను ఆయనే స్వయంగా శుభ్రం చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.మంత్రి జూపల్లి శుక్రవారం పెంట్లవెల్లి రెవెన్యూ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై ఆయన ఆరా తీశారు. అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన మంత్రి, ఆర్డీఓతో పాటు ఇతర సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే సమయంలో కార్యాలయంలోని మరుగుదొడ్లు అత్యంత అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన మంత్రి తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. సిబ్బంది నిర్లక్ష్యానికి నిరసనగా ఆయనే స్వయంగా నీళ్లు పోసి మరుగుదొడ్లను శుభ్రం చేశారు. ఉన్నత హోదాలో ఉన్న మంత్రి స్వయంగా ఈ పని చేయడంతో అక్కడి సిబ్బంది విస్తుపోయారు.

# చంతయ్యపల్లి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి

**- గౌరవెల్లి పూర్తి చేసి కాలువల ద్వారా సాగునీరు అందిస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్**

పవర్ - హుస్నాబాద్

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం చంతయ్యపల్లిలో నిర్వహించిన 'పల్లె పల్లెకు పొన్నం అన్న.. పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించిన మంత్రి, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గౌరవెల్లి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి కాలువల ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, ప్రాజెక్టు పూర్తి చేయకపోతే రాబోయే రోజుల్లో ఓట్లు కూడా అడగనని పునరుద్ఘాటించారు.



ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు సాంప్రదాయ పంటలతో పాటు ఆరుతడి పంటలు, అధిక ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. జలసిరి పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణానికి రూ.6,500, ఫామ్ పాండ్ల నిర్మాణానికి రూ.1.30 లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. అలాగే గ్రామంలో చంతయ్యపల్లి స్టేజి నుంచి ప్రధాన రహదారి నిర్మాణ పనులను నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనం, పంచాయతీ భవనంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్కారు బడులను బలోపేతం చేసి విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సునీత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన TOSA--OASISCON 2026 ఆర్థోపెడిక్ సదస్సు






**- జ్యోతి ప్రజ్వలన చేసిన వరంగల్ సీపీ శ్వేత**

**OASIS అధ్యక్షుడిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన డా. పెసరు విజయచందర్ రెడ్డి**

(పవర్ -- హన్మకొండ )

హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న TOSA--OASISCON 2026 జాతీయ ఆర్థోపెడిక్ కాన్ఫరెన్స్ శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి శ్వేత గారు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ శ్వేత గారు మాట్లాడుతూ... దక్షిణ భారతదేశ స్థాయి ఆర్థోపెడిక్ కాన్ఫరెన్స్‌కు వరంగల్ నగరం ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమన్నారు. నూతన తరం వైద్యులకు నిరంతర అభ్యాసం, సాధన ఎంతో కీలకమని, వైద్య రంగంలో సుమారు వెయ్యి గంటల సాధనకు ఎంతో విలువ ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి సీఎమ్ఈ (CME) కార్యక్రమాలు సీనియర్ వైద్యుల సుదీర్ఘ అనుభవాన్ని, జ్ఞానాన్ని యువ వైద్యులకు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు. వరంగల్ నగరం భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ వైద్య సదస్సులకు వేదికగా నిలవనుందని, TOSA--OASISCON 2026 సౌత్ ఇండియా స్థాయిలో ఒక ల్యాండ్‌మార్క్ కాన్ఫరెన్స్‌గా నిలిచిపోతుందని కొనియాడారు.

## OASIS అధ్యక్షుడిగా డా. పెసరు విజయచందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం:

సదస్సులో భాగంగా శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. పెసరు విజయచందర్ రెడ్డి Orthopaedic Association of South Indian States (OASIS) అధ్యక్షుడిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దక్షిణ భారతదేశంలోని ఆర్థోపెడిక్ సర్జన్లను ఒకే తాటిపైకి తెచ్చి, ఆధునిక సాంకేతికతలు, పరిశోధనలు, చికిత్సా విధానాలపై జ్ఞాన మార్పిడి జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. యువ వైద్యులకు హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు విస్తృతం చేసి, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో OASIS ప్రెసిడెంట్ డా. ఆర్. కృష్ణ గోపాల్, సెక్రటరీ జనరల్ డా. రోషన్ కుమార్, ఆర్గనైజింగ్ చైర్మన్ డా. పెసరు విజయచందర్ రెడ్డి, కో-ఆర్గనైజింగ్ చైర్మన్ డా. పి. సుధీర్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కాటం రామ్ కుమార్ రెడ్డి, సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డా. మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**- ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.**

